## 321 వ అధ్యాయం

## ٣٢١ - بَابُ النَّهْيِ عَنْ مُخَاطَبَةِ الْفَاسِقِ وَالْمُبْتَدِعِ وَنَحْوِهِمَا بِسَيِّدِي وَنَحْوِهِ

## పాపాత్ముణ్ణి, ధర్మంలో కొత్త పోకడలకు పాల్పడేవాణ్ణి, సర్దారు మొదలగు గౌరవపదాలతో సంబోధించరాదు

١٧٢٧ - عن بُرَيْدَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لا تَقُولُوا لِلْمُنَافِقِ سَيِّدٌ، فَإِنَّهُ إِنْ يَكُ سَيِّداً، فَقَدْ أَسْخَطْتُمْ رَبَّكُمْ عَزَّ وَجَلَّ» رواه أبو داود بإسنادٍ صحيحٍ.

1727. హజ్రత్ బురైదా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: కపటిని సర్దారు అని సంబోధించకండి. ఎందుకంటే అతను సర్దారు అయితే మీరు మీ ప్రభువుని మీ పట్ల అప్రసన్నుడ్ని చేసుకున్న వారవుతారు. (అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో వెలికితీశారు.)

*(సుననె అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం)*